Registered No. HSE-49/2016

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PUBLISHED BY AUTHORITY

**W.No.33** AMARAVATI, MONDAY, AUGUST 23, 2021 **G.225**

**PART II - MISCELLANEOUS NOTIFICATIONS OF INTEREST TO THE PUBLIC**

--x--

## NOTIFICATIONS BY HEADS OF DEPARTMENTS Etc.,

## MUNICIPAL ADMINISTRATION DEPARTMENT

### COMMISSIONER
### GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
### VISAKHAPATNAM

**Rc.No.1346/2020/A1/DCR.** **Dated: 13-08-2021.**

LEVYING OF PROPERTY TAX ON CAPITAL VALUE SYSTEM - PUBLICATION OF FINAL NOTIFICATION.

Ref : 1. Corporation Resolution No.187/2021, Dated: 07-08-2021.

2. Orders of the Commissioner GVMC, Dated: 13-08-2021.

***

# మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ : విశాఖపట్నం

## తుది ( ఫైనల్ )నోటిఫికేషన్

(1955 సంవత్సరపు మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని 198వ సెక్షన్ ప్రకారం)

ఆర్.సి.నెం.1346/2020/ఎ1/డి.సి.(ఆర్) తేది13.08.2021

ఇందుమూలముగా యావన్మంది నగర ప్రజలకు తెలియచేయునది ఏమనగా, సవరించిన మునిసిపల్ కార్పొరేషన్ల చట్టము 1955, విశాఖపట్నం నగరపాలక సంస్థ చట్టం 1979 మరియు జి.ఓ.ఎం.ఎస్.నెం.198 యం.ఎ.& యు.డి.(జె1) శాఖ, తేది 24.11.2020 గల ప్రభుత్వ ఉత్తర్వులలోని "ఆస్తి పన్ను విధింపు నియమాలు – 2020" ననుసరించి, ఆస్తుల క్రయ విక్రయాలకు స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారు నిర్ణయించు భవనములు మరియు వాటి స్థలముల "మూలధన విలువల" ఆధారముగా ఆస్తి పన్ను విధించుటకు ప్రభుత్వంవారు నిర్దేశించియున్నారు. ఈ విధానము తేది 01.04.2021 నుండి మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో అమలు చేయవలసి యున్నది.

సవరించిన మునిసిపల్ కార్పొరేషన్ల చట్టము 1955 లోని సెక్షన్ 197, 197 ఎ, 198 మరియు 199 ప్రకారము మరియు నూతన ఆస్తిపన్ను విధింపు నియమాలు-2020 ననుసరించి ఆస్తి పన్ను విధించుటకు గాను మరియు అట్టి ఆస్తి పన్ను రేటు నివాస భవనముల "మూలధన విలువ " మొత్తముపై 0.15 శాతం, నివాసేతర భవనముల "మూలధన విలువ " మొత్తముపై 0.30 శాతం విధించుటకు మరియు ఖాళీ స్థలములకు వాటి "మూలధన విలువ" మొత్తం పై 0.50 శాతం విధించుటకు కార్పొరేషన్ వారు తమ తీర్మానము నెం.1976/2021 తేది. 31.01.2021 నందు ప్రతిపాదించగా, దానిని ఆంధ్రప్రదేశ్ ప్రాపర్టీ టాక్స్ బోర్డు వారు అనుమతించి యున్నారు. సదరు ఆస్తిపన్నుల ముసాయిదా (డ్రాఫ్ట్) నోటిఫికేషన్ ను తేది. 04.06.2021 న ఈనాడు మరియు సాక్షి దినపత్రికల విశాఖపట్నం ఎడిషన్ లందు ప్రచురించి నిర్దేశించిన రేట్లపై ప్రజల నుండి ఏవేని అభ్యంతరములు / సూచనలు / సలహాలు ఉన్న యెడల 30 దినములలో అనగా తేది 04.07.2021 లోగా లిఖితపూర్వకముగా మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కార్యాలయంలో దాఖలు చేయవలసినదిగా తెలియచేయడమైనది.

సదరు ముసాయిదా నోటిఫికేషన్ ననుసరించి, విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని వివిధ వర్గాల ప్రజలనుండి, వివిధ నివాసిత కాలనీలు మరియు ప్రాంతముల నివాస సంక్షేమ సంఘాలు, ప్రజా ప్రతినిధులు మరియు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల నుండి సూచనలు, సలహాలు మరియు అభ్యంతరముల రూపములో సుమారు 9297 వినతులు వచ్చినవి. సదరు వినతులను అన్నింటిని

క్రోడీకరించి రాష్ట్ర ప్రభుత్వం వారి ఆదేశానుసారం తేది 07.08.2021 జరిగిన కార్పొరేషన్ వారి ప్రత్యేక సమావేశంలో కార్పొరేషన్ వారి ముందుంచడమైనది. కార్పొరేషన్ వారు సదరు సమావేశములో తీర్మానం నెం.187/2021 లో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు, మూలధన విలువ ఆధారిత ఆస్తిపన్ను విధానం విధిగా అమలు పరచవలసి యున్నందున మరియు నగర పౌరుల నుండి వచ్చిన అభ్యర్ధనలను పరిగణలోనికి తీసుకొని, నివాస భవనములపై ప్రతిపాదించిన పన్నును వాటి మూలధన విలువలపై 0.15 శాతం నుండి 0.12 శాతమునకు తగ్గిస్తూ అమలుపరచుటకు; మరియు ప్రతిపాదనలలో సూచించిన ప్రకారము, నివాసేతర భవనములపై పన్నును వాటి మూలధన విలువలపై 0.30 శాతం, అలాగే ఖాళీ స్థలములకు పన్నును వాటి మూలధన విలువలపై 0.50 శాతం విధించి అమలు పరచుటకు తీర్మానించి యున్నారు. మరియు ప్రతిపాదిత పన్ను శాతములు మరియు పన్నులోని కాంపోనెంట్లకు కేటాయించు శాతములను ఈ క్రింది షెడ్యూల్ లో చూపిన విధముగా నిర్ణయిస్తూ కార్పొరేషన్ వారు పై తీర్మానములో అంతిమంగా తీర్మానించియున్నారు.

<u>షెడ్యూల్</u>

| పన్ను విభాగము | ఇంటి పన్ను శాతము (సంవత్సరమునకు) | | ఖాళీ స్థలంపై (సంవత్సరమునకు) పన్ను0.50 శాతం |
|---|---|---|---|
| | నివాసభవనములపై పన్ను 0.12 శాతం | నివాసేతరభవనములపై పన్ను0.30 శాతం | |
| 1. సాధారణ పన్ను శాతం | 0.060% | 0.15% | 0.25% |
| 2. నీటి పన్ను శాతం | 0.010% | 0.025% | 0.041% |
| 3. డ్రైనేజ్ పన్ను శాతం | 0.014% | 0.034% | 0.056% |
| 4. లైటింగ్ పన్ను శాతం | 0.007% | 0.018% | 0.030% |
| 5. కన్జర్వెన్సీ పన్ను శాతం | 0.029% | 0.073% | 0.123% |
| **మొత్తం పన్ను శాతం** | **0.12%** | **0.30%** | **0.50%** |

ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయముల చట్టం, 1960 సెక్షన్ 20(1) అనుసరించి పై రేట్లతో లెక్కించగా వచ్చిన మూలధన విలువ ఆధారిత ఆస్థి పన్ను మొత్తంపై 8 శాతం లైబ్రరీ సెస్ విధించబడును.

సవరించబడిన మునిసిపల్ కార్పొరేషన్ల చట్టము 1955, విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ చట్టం 1979 మరియు జి.ఓ.ఎం.ఎస్.నెం.198 యం.ఎ.& యు.డి.(జె1) శాఖ, తేది 24.11.2020 గల ప్రభుత్వ ఉత్తర్వులలోని "ఆస్తి పన్ను విధింపు నియమాలు – 2020" ననుసరించి మరియు కార్పొరేషన్ వారి తీర్మానము నెం.187/2021 తేది 07.08.2021 మేరకు, పైన తెలియజేసిన ఆస్తిపన్ను శాతముల ప్రకారం మూలధన విలువ ఆధారిత ఆస్తిపన్ను విధింపు విధానం తేది 01.04.2021 నుండి మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో అమలు లోనికి వచ్చునని తెలియజేయడమైనది.

**డా॥ జి. సృజన,**
*కమీషనర్,,*
*మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ,*
*విశాఖపట్నం.*

---x---

Published and Uploaded by the Commissioner of Printing, Government of Andhra Pradesh at Government Regional Press, Vijayawada, www.apegazette.cgg.gov.in